# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad




సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 150 | పేజీలు : 08 | సోమవారం | 08-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ఏపీలో రేర్ ఎర్త్ హబ్..

### రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ



**మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ**

**ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన**

**నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు**

**భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు**

**మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్**

హైదరాబాద్ పల్స్,డెస్క్

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే

## 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి..



### సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

**హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్**

**బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు**

**రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం**

**ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ**

**చారిత్రకంగా రేవంత్ వాదనలో నిజం లేదంటున్న నిపుణులు**

హైదరాబాద్ పల్స్,డెస్క్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ (ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను

## మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

**ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి - మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తామని వెల్లడి**

## జంతర్ మంతర్ నిరసన ట్రైలర్ మాత్రమే..

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే: అభిజీత్ దీప్కే అల్టిమేటం


**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు 7 రోజుల గడువు**

**మంత్రిని తొలగించకపోతే నిరసనలు కొనసాగిస్తామని అభిజీత్ దీప్కే హెచ్చరిక**

**జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ఒక ట్రైలర్ మాత్రమేనని వ్యాఖ్య**

**శాంతియుత ఉద్యమాన్ని ప్రభుత్వం ఏమీ చేయలేదని స్పష్టం**

**తదుపరి కార్యాచరణపై ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో మాట్లాడతానని వెల్లడి**



హైదరాబాద్ పల్స్,డెస్క్

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఏడు రోజుల్లోగా మంత్రి తన పదవి నుంచి తప్పుకోవాలని, లేదంటే దేశవ్యాప్తంగా నిరసనలను ఉధృతం

## హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం...

### నేటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

**నాంపల్లిలో రేపు రాత్రి నుంచి చేప ప్రసాదం పంపిణీ**

**తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు**

**నగరంలో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు**

**మృగశిర కార్తె రాత్రి రావడంతో ఈసారి రాత్రి 9 గంటలకు ప్రారంభం**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**



## తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు పొడిగింపు..

### కొత్త తేదీ ఇదే!

**జూన్ 12కు బదులుగా 15న స్కూళ్ల పునఃప్రారంభం**

**రెండో శనివారం, ఆదివారం నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం**

**రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తింపు**

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?.. జూన్ 11న కీలక ప్రకటన!

**తిరుచ్చి ఉపఎన్నికలో పోటీపై స్పందించిన రాఘవ లారెన్స్**

**తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలపై ప్రకటన**

**జూన్ 11న జీవితంలో ఒక కీలక నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడి**

**ప్రస్తుతం 'బెంజ్' సినిమా షూటింగ్‌లో ఉన్నట్లు స్పష్టీకరణ**

**విజయ్ పార్టీ తరఫున బరిలోకి దిగుతారని జోరుగా ప్రచారం**



హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ రాజకీయ అరంగేట్రంపై తమిళనాట జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరఫున ఆయన తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన లారెన్స్, తన భవిష్యత్తుకు సంబంధించి ఒక అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న

## రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం**

**మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా**

**మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ**

**తమ పాలన అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణమని వెల్లడి**

**బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్**

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు..

### తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన



హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను

# ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**పలు చోట్ల సేవా కార్యక్రమాలతో వేడుకలు**

**ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన టీ.యూ.డబ్ల్యూ.జే హైదరాబాద్ కమిటీ సభ్యులు**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఆదివారం పలు చోట్ల ఘనంగా జరిగాయి. వివిధ జిల్లాలలో ఫెడరేషన్ నాయకులు కేక్ కట్ చేసి, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలు, అనాధలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు.

**హైదరాబాద్ లో ఘనంగా వేడుకలు**

జర్నలిస్టు ఉద్యమ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని శాంతినికేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల సంస్థలో ఆయన స్వయంగా వెళ్ళి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాలేశ్వర్, జర్నలిస్టులు యర్రమిల్లి రామారావు, అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, ఏవీఎన్ టీవీ కార్యాలయంలో సిబ్బంది సోమయ్యచే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి ప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వైజీఎస్ రామారావు తదితరులు మామిడి సోమయ్య కు శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లిబర్టీలోని కార్యాలయంలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సోమయ్యతో కేట్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ రవి కుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, ఎస్ 9 రవికుమార్, టిఆర్ 9 టీవీ న్యూస్ ప్రతినిధి సంతోష్ కుమార్ పూదరి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సోమయ్య కు శాలువాలు, బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఖమ్మంలో....**

ఖమ్మంలో జర్నలిస్టు నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం కుసుమ గార్డెన్స్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేటలో...**

సూర్యాపేటలో మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, నందిపాటి సైదులు పాల్గొన్నారు.

**కరీంనగర్ జిల్లాలో...**

కరీంనగర్ జిల్లాలో జమ్మికుంటలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం బొమ్మల గుడి వద్ద భక్తులకు,పేదలకు అన్నదానం చేశారు.

**మంచిర్యాలలో...**

టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీసీలోని శ్రీసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు శానగొండ శ్రీనాథ్, సభ్యులు సతీష్ నౌండ్ల సతీష్ , ప్రవీణ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ జిల్లాలో...**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లో కేక్ కట్ చేస వేడుకలు జరిపారు. జిల్లా అధ్యక్షుడు వడ్నాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ జిల్లాలో...**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోచం మైదాన్ లేబర్ అడ్డాలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాసచారి, సభ్యుడు పెండేల శీను, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి లేకపోతే బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది:వీరారెడ్డి నరేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 07, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** సామాన్య ప్రజలపై మరోసారి భారాన్ని మోపుతూ వంట గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్రంగా ఖండిస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మూడు నెలల వ్యవధిలోనే వంట గ్యాస్ ధరలను పదేపదే పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని మరింత పెంచిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో గ్యాస్ ధరల పెంపు ప్రజల వంటింటిపై మరో పెద్ద దెబ్బగా మారిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తూ సామాన్య ప్రజల జీవితాలను భారంగా మారుస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ధరల పెంపులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం బాధ్యతారాహిత్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. వంట గ్యాస్ విలాస వస్తువు కాదు ప్రతి ఇంటికి అవసరం ప్రజల కష్టాలను అర్థం చేసుకోకుండా ధరలు పెంచడం అమానుషం. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతుంది అని వీరారెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో “హ్యాపీ సండే” కార్యక్రమం







**హైదరాబాద్ పల్స్, రామగుండం, జూన్ 07 :** ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి “హ్యాపీ సండే “ కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నదిలో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టడం జరిగిందని అన్నారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక,మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వలన రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి.అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చిన్న పట్టణాలు, నగరాల్లో కూడా చేపట్టడం జరుగుతుందని, ఆరోగ్యంపై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశీదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని, ఇది శుభ పరిమాణమని తెలిపారు. మెప్మా సిబ్బంది సహకారంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక తో పాటు అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, రామగుండం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దే ఎంఎల్ఎ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమశీతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా ప్రదానమని ప్రభుత్వం తలచి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ, నగర పాలక సంస్థ టి.పి.ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా టి.ఎం.సి మౌనిక, యోగా గురు గణేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి, దావీద్ సి ఓ లు ఆర్ పి లు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగాతో పాటు కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు మెమెంటో, బహుమతుల ప్రదానం చేశారు.

# రాజపేటకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి....

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట గ్రామ సర్పంచ్ కోయ మధు జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ తో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని ఆదివారం కలిసి రాజపేట గ్రామ పంచాయితీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తు త్వరలో నిధులు కేటాయిస్తానని హామి ఇచ్చినట్లు సర్పంచ్ కోయ మధు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసి దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, బింగి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు సట్టు రవిందర్, బిర్రు సురేశ్, మల్యాల భరత్ తదితరులు పాల్గొన్నారు



# నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, నారాయణ ఖేడ్ :** నా రా య ణ ఖే డ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం కేంద్రంలో నూతన హాస్పిటల్ ను సర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి, వారికి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల పట్లోల చంద్రశేఖర్ రెడ్డి నూతన హాస్పిటల్ ను కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేపించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని పేదలకు సేవ చేసే భగ్యం డా మాత్రమే ఉంటుంది అని వారు డాక్టర్ శివకుమార్ కి సూచించారు. వారితోపాటు శ్రీనివాస్ రావ్ సర్పంచ్. రాణాప్రతాప్ .యాదవ్ రెడ్డి. విఠల్ రావ్. జైరాజ్ మాజీ సర్పంచ్ లు. సంజీవ్ సర్పంచ్ కేశ్వర్ .బీ రాజు కౌన్సిలర్.విఠల్ నాయక్ ఉపసర్పంచ్ రమేష్. తుకారాం .కృష్ణ యస్ సి సెల్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు. సురేష్.సంగెమ్ తుకారాం. జామిల్. విఠల్ రెడ్డి ఉపసర్పంచ్. వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం ప్యాకెట్లో పాము పిల్ల.. షాకైన గర్భిణి




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, సెంట్రల్ డెస్క్: గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు దేశంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వాలు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయి. అయితే ఓ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీకి అందజేసిన పోషకాహారం ప్యాకెట్లో పాము పిల్ల కనిపించింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. మధ్యప్రదేశ్ లోని పాంధుర్ణా జిల్లా కర్ఘాట్ కామతీ గ్రామంలో ఈ ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన గర్భిణీ.. అంగన్వాడీ కేంద్రంలో కొన్ని పోషక ఆహార ప్యాకెట్లు తీసుకుంది.ఇంటికి వెళ్లి ఆ ప్యాకెట్లను ఓపెన్ చేసి చూడగా.. కనిపోయిన పాముపిల్ల కనిపించింది. అది చూసిన గర్భిణీ, ఆమె కుటుంబ సభ్యులకు చెప్పింది. దీంతో అంగన్వాడీ సిబ్బంది, ఉన్నతాధికారులపై వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం మహిళా శిశుసంక్షేమ అభివృద్ధి శాఖ దృష్టికి చేరడంతో.. సంబంధిత అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు స్థానిక అంగన్వాడీకి చేరుకుని విచారణ చేపట్టారు. జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆహార ప్యాకెట్ నమూనాలను టెస్టింగ్ కు పంపామని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసేందుకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు.

# మేజర్ అభిలాషా బరాక్‌కు ప్రతిష్టాత్మక ‘యూఎన్’ అవార్డు.. ప్రధాని మోడీ ప్రశంసల జల్లు!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేజర్ అభిలాషా బరాక్ కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తూ ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి అందించే ‘యూఎన్ మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్’ అవార్డుకు ఆమె ఎంపిక కావడం పట్ల ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం మేజర్ బరాక్.. లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక బలగాలలో ఎంగేజ్‌మెంట్ టీమ్ కమాండర్‌గా, జెండర్ ఫోకల్ పాయింట్‌గా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఆమెకు దక్కిన ఈ గౌరవం ఆమె అసాధారణ సేవలకు నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు.ఈ అవార్డు మేజర్ బరాక్ ప్రతిభను గుర్తించడంతో పాటు, ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దేశాల్లో భారతదేశం సుదీర్ఘకాలంగా అందిస్తున్న సహకారానికి దక్కిన గొప్ప గుర్తింపు అని ప్రధాని మోడీ కొనియాడారు. దేశానికి, మానవాళికి సేవ చేయాలనుకునే కోట్లాది మంది యువ భారతీయులకు, ముఖ్యంగా భారతీయ కుమార్తెలకు (మహిళలకు) ఆమె సాధించిన ఈ విజయం ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని తన సందేశంలో ఆకాంక్షించారు.

# ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

**చర్యలు చేపట్టిన డివిజన్ కార్పొరేటర్ దూళికట్ట సతీష్**




హైదరాబాద్ పల్స్, రామగుండం, జూన్ 07 : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ అశోక్ నగర్ వాటర్ ట్యాంక్ ముందు భాగంలో చాలా కాలంగా టీజీఎన్పీడీసీఎల్‌కు చెందిన విద్యుత్ సర్వీస్ వైర్లు క్రిందకు వేలాడుతూ ఉండటంతో భారీ వాహనాల రాకపోకలకు, స్థానిక ప్రజలకు ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదనే విషయాన్ని గుర్తించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకవెళ్లగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయగా ఆదివారం ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని టీజీఎన్పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని వారిని సమన్వయ పరచుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలకు అనుబంధ స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో పాటు,విద్యుత్ వైర్లను మరింత ఎత్తులో అమర్చి ప్రజలకు, వాహనదారులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా చేశారు.ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ దూళికట్ట సతీష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించడానికి కృషి చేసిన టీజీఎన్పీడీసీఎల్ ఈస్ట్ ఏ.ఈ. జమీల్, డివిజన్ లైన్మెన్ ప్రశాంత్ మరియు వారి సిబ్బందికి 50వ డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలను తెలిపారు.

# అర్ధరాత్రి లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు

**నాకాబందీ,వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల నిర్వహణ**

**లాడ్జీల్లో బస చేసే వారి పూర్తి వివరాలు నమోదు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు**

**మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్**



హైదరాబాద్ పల్స్, రామగుండం, జూన్ 07: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి ఆకస్మిక నాకాబందీ,వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ స్వయంగా పాల్గొని క్షేత్రస్థాయిలో తనిఖీలను పర్యవేక్షించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా,లక్ష్మీ థియేటర్ ప్రాంతాల్లో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీసీపీ భాస్కర్, లాడ్జీల రికార్డులను పరిశీలించారు. గదుల్లో బస చేస్తున్న వారి వివరాలను సేకరించి ధృవీకరించారు.ఈ సందర్భంగా లాడ్జీల యాజమాన్యాలు, నిర్వాహకులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.లాడ్జీలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు,ఫోన్ నంబర్ తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,వారి గుర్తింపు పత్రాలను ధృవీకరించాలని సూచించారు. అలాగే లాడ్జీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,అవి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు.ఇతర రాష్ట్రాలు, జిల్లాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, వారి కదలికలు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ప్రజల భద్రత,నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపే లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని డీసీపీ తెలిపారు. డీసీపీ వెంట మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, ఎస్ఐ ఆది మధుసూదన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నాలుగు నియోజకవర్గాలలోనే అభివృద్ధి......

**అప్పులు, అభివృద్ధిపై ప్రజలు చర్చించాలి........**

**అభివృద్ధిలో ఆలేరు వాటా ప్రకటించాలి......**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రేవంత్ రెడ్డి 30 నెలల పాలనలో అప్పులు అభివృద్ధిపై ప్రజలు చర్చించుకోవాలని, అభివృద్ధి నిధుల కేటాయింపులో ఆలేరు వాటాను ప్రకటించాలని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి సవాల్ చేశారు. ఆదివారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు నియోజకవర్గాలలో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. పక్షపాత ధోరణి వీడి ఆలేరు నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని అన్ని నియోజకవర్గాలలో అభివృద్ధి జరగాలని డిమాండ్ చేశారు. గాలి మాటలు మాని అభివృద్ధి పై దృష్టి సారించాలని కల్లూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, రాజపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం, గజ్జల రాజు, మర్ల నాగరాజు, రామచంద్రారెడ్డి, పరమేష్ తదితరులు ఉన్నారు.

# శంకర్ పల్లి లో ఘనంగా జెడ్పీహెచ్ఎస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, శంకర్ పల్లి :** శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం నాడు స్థానిక జులకంటి కిష్టారెడ్డి గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత సహాధ్యాయులంతా ఒకే వేదికపైకి చేరడంతో ఫంక్షన్ హాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, తమ చిన్ననాటి ముచ్చట్లను, పాఠశాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విభిన్న రంగాలలో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న తమ తోటి మిత్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించుకున్నారు.

**దేశ సేవకులకు ఘన సన్మానం:**

దేశ రక్షణలో భాగస్వాములై ఆర్మీలో విశేష సేవలందించిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశంలో సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు.

**బుల్కాపూర్ గ్రామానికి చెందిన పుష్పాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి గూడ** గ్రామానికి చెందిన సత్యనారాయణ ఆర్మీ జవాన్లుగా దేశానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ, వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా విద్య,పోలీస్, ప్రభుత్వ, న్యాయ, జర్నలిజం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, సినీ రంగాల్లో స్థిర పడ్డ వారి సేవలను సమావేశంలో కొనియాడారు.

**వచ్చే నెల 5న గురుపూజోత్సవం – ఆత్మీయ సమ్మేళనం:**

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ రాబోయే వచ్చే నెల (జూలై) 5వ తేదీన తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను (ఉపాధ్యాయులను) ఘనంగా సన్మానించేందుకు భారీ ఎత్తున 'గురుపూజోత్సవ ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కోసం సలీమ్ పాషా పలు కమిటీలను ప్రకటించారు. ముఖ్య కార్యక్రమ నిర్వహణ కమిటీలో శ్రీనివాస్ గౌడ్, రాంచందర్ గౌడ్, సంతోష్ గుప్తా, హమీద్ బేగ్, కాశీనాథ్, మధు, వినోద్ కుమార్, కే గోపాల్, ఫుడ్ కమిటీ లో నిసార్, పుష్పాల్ రెడ్డి,స్టేజి, అలంకరణ కమిటీలో బాలు మహేందర్, మధు,మల్లేష్, కాశినాథ్, ఉపాధ్యాయుల ఆహ్వాన కమిటీ లో శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాణిక్యం, సుధాకర్, చలపతి, సహచరుల ఆహ్వాన సంఘం కమిటీ లో హమీద్ బేగ్, భూపాల్, ఏక్బాల్, ప్రకాష్,రమేష్, వెంకటేష్, ఆర్థిక కమిటీ లో వినోద్ కుమార్, సంతోష్ గుప్తా, సుమంత్, నరేందర్ రెడ్డి, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు మృతి చెందిన పలువురికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# గ్రామాల్లో సిఆర్పిఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, భద్రాద్రి కొత్తగూడెం:** చర్ల మండలంలోని సత్యనారాయణపురంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్. కొత్తగూడెం గ్రామం వరకు సాగింది. ర్యాలీలో సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లు, స్థానిక యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. ర్యాలీ ప్రారంభానికి ముందు నిర్వహించిన కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ అధికారులు ప్రపంచ సైకిల్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. నేటి ఆధునిక జీవనశైలిలో వాహనాల వినియోగం పెరగడంతో శారీరక శ్రమ తగ్గిపోతోందని, దీని కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సైకిల్ తొక్కడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, అధిక బరువు వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు.అలాగే పెరుగుతున్న ఇంధన వినియోగం, వాయు కాలుష్యం, పర్యావరణ సమస్యలను తగ్గించడంలో సైకిల్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు పేర్కొన్నారు. సైకిల్ ఒక పర్యావరణ హిత వాహనం అని, దీనివల్ల ఎలాంటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడంతో పాటు ఇంధన వ్యయం కూడా ఉండదని చెప్పారు. ప్రజలు తమ రోజువారీ అవసరాలకు, సమీప ప్రాంతాలకు వెళ్లేందుకు సైకిల్‌ను ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. ర్యాలీ సత్యనారాయణపురం నుంచి ఆర్. కొత్తగూడెం వరకు గ్రామీణ ప్రాంతాల మీదుగా సాగగా, మార్గమధ్యంలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, సైకిల్ వినియోగం అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. ప్రజలకు ఆరోగ్యంపై పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ అధికారులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కండువ కప్పుకున్న బి.ఆర్.ఎస్ యువ నాయకులు రాజు




కుత్బుల్లాపూర్, జూన్ 07, హైదరాబాద్ పల్స్ న్యూస్ : కుత్బుల్లాపూర్ యూవ నాయకులు ఎరకల్ రాజు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి వైతొలగి బీజేపీ లో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వం, దేశభక్తి అభివృద్ధి సంకల్పం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి గత పదేళ్లలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత బలమైన ఆత్మనిర్భరమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడం ప్రతి భారతీయుడికి గర్వకారణం పేదలు, రైతులు, యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకువచ్చాయి "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో నేను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితుడనయ్యాను. ఈ నేపథ్యంలో 293 విభాగం బీజేపీ సీనియర్ నాయకుడు వరాల మహేష్ కుమార్ సమక్షంలో నేను యెర్కల రాజు భారతీయ జనతా పార్టీ చేరుతున్నాను అని అన్నారు. ఈ సందర్బంగా వరాల మహేష్ మాట్లాడుతూ యుత రాజకీయాల్లోకి రావాలి కానీ ఎలాంటి పార్టీలోకి అనేది లోతుగా నిర్ణయం తీసుకోని బీజేపీ లో చేరడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను దేశ అభివృద్ధి, సమాజ సేవ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పార్టీకై మరింత కృషి చేస్తానని ఈ సందర్బంగా హామీ ఇస్తున్నాను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ - 2047 లక్ష్య సాధనకు నా వంతు సహకారం అందిస్తాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తాను. జై శ్రీరామ్! వందే మాతరం! భారత్ మాతా కి జై!. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, కంది శ్రీరాములు, నాగరాజ్ పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం మధు

**సొంత నిధులతో ముందుకు వచ్చిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు**

**పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..**



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07 :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి ఇస్నాపూర్ లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకు వచ్చారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సెలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతి వారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ



ఇచ్చారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్స్ మన్నే రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొంపల్లి వీజీ హోమ్స్ లో మహిళల భద్రత, చిన్నారుల రక్షణ, సైబర్ సేఫ్టీపై విస్తృత అవగాహన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, జూన్ 07, హైదరాబాద్ పల్స్ న్యూస్ : కుత్బుల్లాపూర్ కొంపల్లి పరిధిలోని వీజీ హోమ్స్ అపార్ట్మెంట్‌లో సైబరాబాద్ పోలీస్, పేట్ బషీరాబాద్ పోలీస్, శి టీమ్స్ తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మహిళల భద్రత, చిన్నారుల రక్షణ, సైబర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, పిల్లలు, యువత, రెసిడెంట్స్ పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌స్పెక్టర్ విజయ వర్ధన్ మాట్లాడుతూ, ప్రస్తుతం టెక్నాలజీ వినియోగం ప్రతి ఇంటికీ చేరుకున్నప్పటికీ, భద్రతపై అవగాహన లేకపోతే ప్రమాదాలు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్, ఫేక్ కాల్స్, డిజిటల్ అరెస్టులు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా లింక్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మహిళల భద్రతపై షి టీమ్స్ అధికారులు కీలక అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ఆన్‌లైన్ వేధింపులు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి సమస్యలపై మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. పిల్లలకు "గుడ్ టచ్,బ్యాడ్ టచ్", ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలు, అపరిచితులతో మాట్లాడకూడదనే అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు మహిళలకు సైబర్ సేఫ్టీ, ప్రొటెక్షన్ అవగాహన పోస్టర్లు, సమాచార పత్రాలు అందజేశారు. కార్యక్రమం మొత్తం ఎంతో చైతన్యవంతంగా సాగింది. మహిళలు, పిల్లలు పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు వీజీ హోమ్స్ రెసిడెంట్స్ తరపున పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ అందరికీ తెలిసి ఉండొచ్చు కానీ అవగాహననే అసలు రక్షణ అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో భద్రతా భావనను పెంచడమే కాకుండా మహిళలు, పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని



అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహిళా సభ్యులు, వాలంటీర్లు, రెసిడెంట్స్, యువత నిర్వాహక బృందం కీలక పాత్ర పోషించారు ముఖ్యంగా వల్లికా , మౌనిక, భావని సమన్వయం చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం వీజీ హోమ్స్ కమ్యూనిటీలో భద్రత, బాధ్యత, ఐక్యతపై కొత్త చైతన్యాన్ని తీసుకొచ్చింది.

# రైతు ప్రభుత్వమా రైతుల ఉసూరు తీసే ప్రభుత్వమా?

**ప్రారంభోత్సవాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదా**

**"మైకు" టైసన్లుగా మారిన కాంగ్రెస్ ప్రతినిధులు**

**ఆలస్యం ఆపై 10 శాతం దాన్యం కోత**

**మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శ**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని మాటల్లో "మైక్" టైసన్లుగా మారి చేతలల్లో మాత్రం శూన్యంగా కనిపిస్తుందని రైతు ప్రభుత్వం అని చెబుతూ వారి ఉసురుపోసుకుంటున్నారని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రారంభోత్సవాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ధాన్యం కొనుగోలు పేరుతో క్వింటాలకు 10 కిలోలు కోత విధిస్తున్నారని ఆరోపించారు. సైకిల్ యాత్ర చేపట్టి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తుర్కపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాట్లాడిన మాటలు గుర్తు చేశారు. జూన్ 2 వరకు ఎ ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రలలో ధాన్యం ఉన్నట్లయితే ఆ అధికారులను సస్పెండ్ చేస్తామని చెప్పిన కూడా కొనుగోలు కేంద్రలలో ఇంకా ధాన్యం అలాగే ఉందని ఎంత మంది అధికారులను సస్పెండ్ చేశారో చెప్పాలన్నారు. మాటల ప్రభుత్వమా చేతల ప్రభుత్వమా స్పష్టం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా ఆలస్యం జరుగుతోందని 40 రోజులు దాటినప్పటికీ రైతుల నుండి ధాన్యం కొనుగోలు జరగడంలేదని, రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమించనున్నట్లు హెచ్చరించారు. వర్షాలు పడి ధాన్యం తడిసినప్పటికీ కొనుగోలు చేస్తామని ప్రతినిధులు చెప్పడం ఎంతవరకు న్యాయమని వర్షాలు రాకముందే పూర్తి ధాన్యం కొనుగోలు చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. రైతుల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అండగా ఉంటూ ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,



మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం, గజ్జల రాజు, మర్ల నాగరాజు, రామచంద్రారెడ్డి, పరమేష్ తదితరులు ఉన్నారు. .

# పారుపల్లి కురుమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక...

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** రాజపేట మండలం పారుపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా గౌర బాలరాజును ఆదివారం సభ్యులందరూ కలిసి కురుమ సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మోటె కుమార్, రావుల ఉపేందర్ , ప్రధాన కార్యదర్శిగా జూకంటి జానకి రాములు, కోశాధికారిగా బుడిగె కరుణాకర్ , సలహాదారులుగా గౌర బక్కయ్య, రావుల బాలరాజు, సీతాల వీరయ్య, జూకంటి సత్యం, కాలే నరసింహులు జూకంటి వీరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి రాములు, రావుల శ్రీనివాస్, గౌర శ్రీశైలం, బాలయ్య, బర్మ శ్రీశైలం, పర్వతాలు, బీరప్ప, యాదయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# చిన్ననాటి స్నేహితుల సమక్షంలో కరాటే బాలు జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన నీరటి బాల నర్సయ్య (కరాటే బాలు) జన్మదిన వేడుకలు చిన్ననాటి స్నేహితుల మధ్య జరిగాయి. ఆదివారం మదన దుర్గమ్మ దగ్గర ఫంక్షన్ లో 1982 - 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల మధ్య ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. మిత్రులందరి సమక్షంలో కరాటే బాలు కేక్ కట్ చేయగా తోటి స్నేహితులు శాలువా పుష్పగుచ్చాలతో కరాటే బాలును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న వారి స్నేహితులు వారాల శ్రీనివాసు, ఎం.ఎస్. సత్యనారాయణ దాస్, గాండ్ల నరసింహారావు, ఊట్కూరి రమేష్ గౌడ్, ధర్మ మహేందర్ రెడ్డి, కె.చంద్రయ్య, బుడమ సత్యనారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం చేసేది "ఉపాధ్యాయ" గురువులే....

**నా భవిష్యత్తును తీర్చిదిద్దిన "శిల్పులు" మా గురువులు....**

**గురువులే నా జీవితానికి మార్గదర్శకులు...**

**ఉపాధ్యాయురాలు ధీరవత్ రజిత**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మనిషి జీవితంలో తల్లిదండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయ గురువులు మాత్రమే విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం చేస్తారని తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ఉపాధ్యాయురాలు ధీరవత్ రజిత అన్నారు. తన జీవితంలో ఉపాధ్యాయ గురువులు శేఖర్, నిర్మల ప్రోత్సాహం ను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి దంపతుల కుమార్తె రజిత మారుమూల గ్రామంలో జన్మించి పెరిగారు. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగారు. 2024 డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ప్రస్తుతం రాజపేట మండలం లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. బొమ్మలరామారం మండలం కందిళ్లకుంట తండాకు చెందిన శ్రీనుతో ఆమె వివాహం జరిగింది. తన భర్త ప్రోత్సాహనికి సెల్యూట్ చేస్తుంది. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ....
"ముందుగా నా తల్లిదండ్రులు ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి లకు పాదాభివందనాలు. నన్ను కన్నది వారు అయినప్పటికీ, ఈ రోజు నేను సమాజంలో గౌరవప్రదమైన స్థాయిలో నిలబడేందుకు కారణమైన వారు నా ఉపాధ్యాయ గురువులు శేఖర్, నిర్మల" అని తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి, నాపై నాకే నమ్మకం కలిగించిన వారు తన గురువులేనని ఆమె పేర్కొన్నారు. నిరుత్సాహానికి గురైన ప్రతిసారి ధైర్యం చెప్పి లక్ష్యం వైపు నడిపించారని, ప్రతి అడుగులోనూ అండగా నిలిచి తన విజయాన్ని తమ విజయంగా భావించారని తెలిపారు. నాకు ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చిన రోజు నా కంటే, నా తల్లిదండ్రుల కంటే ఎక్కువ సంతోషించింది నా గురువులే. వారి కళ్లలో కనిపించిన ఆనందం జీవితాంతం మరచిపోలేని జ్ఞాపకం" అని రజిత భావోద్వేగంతో చెప్పారు. ఉపాధ్యాయుడు గురువు శేఖర్ గురించి మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి చదువుకోవాలి.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అనేదే ఆయన తపన అని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. స్వార్థం, కల్మషం లేని వ్యక్తిత్వంతో ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయురాలు గురువు నిర్మల విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ, ఆప్యాయత చూపిస్తూ తల్లి మమకారంతో ప్రోత్సహిస్తారని, విద్యార్థుల విజయాలను తమ కుటుంబ విజయాలుగా భావించే అరుదైన గురువుల్లో ఆమె ఒకరని తెలిపారు. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే, నా గురువులు నాకు జీవితాన్ని ప్రసాదించారు. వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వం నా జీవితాంతం నాకు ప్రేరణగా నిలుస్తాయి. నేను కూడా ఉపాధ్యాయురాలిగా మరెందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తాను" అని ధీరవత్ రజిత పేర్కొన్నారు.

# బీదర్ "బ్రిమ్స్" మార్చురీలో మృగాడు: శవాలకూ తప్పని నగ్నత్వ నరకం!

**బీదర్ 'బ్రిమ్స్' ఆసుపత్రిలో దారుణం..**
**మహిళల శవాలను వివస్త్రలను చేసి మొబైల్‌లో ఫోటోలు తీసిన అటెండెంట్..**
**నిందితుడు మునీర్ అహ్మద్ అరెస్ట్.**
**వైద్యుడి ఫిర్యాదుతో వెలుగులోకి కీచక పర్వం.**
**తీవ్రంగా స్పందించిన మహిళా కమిషన్..**
**సుమోటోగా కేసు నమోదు..**
**సమగ్ర నివేదిక కోరుతూ ఆరోగ్య శాఖకు ఆదేశాలు!**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, బీదర్ జిల్లా బ్యూరో: మానవత్వం మంటగలిసింది. చనిపోయిన తర్వాత కూడా మహిళల మృతదేహాలకు గౌరవం దక్కలేదు. కన్నబిడ్డలా, తోబుట్టువులా కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలోనే ఒక కామాంధుడు మృతదేహాల పట్ల అత్యంత అనాగరికంగా ప్రవర్తించాడు. కర్ణాటకలోని బీదర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ టీచింగ్ హాస్పిటల్‌లో ఈ ఘోరమైన ఉదంతం వెలుగు చూసింది. పోస్ట్‌మార్టం నిమిత్తం వచ్చే మహిళల శవాలను నగ్నంగా మార్చి, తన మొబైల్ ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు తీసుకుంటున్న మార్చురీ అవుట్‌సోర్సింగ్ అటెండెంట్ మునీర్ అహ్మద్ (40) ను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.

అదును చూసి ఘాతుకం.. రహస్య ఫోల్డర్లలో ఫోటోలు

**పోలీసుల కథనం ప్రకారం...**

మునీర్ అహ్మద్ గత కొన్నేళ్లుగా బ్రిమ్స్ ఆసుపత్రి మార్చురీలో అటెండెంట్‌గా పని చేస్తున్నాడు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు లేదా అనారోగ్యంతో చనిపోయి పోస్ట్‌మార్టం కోసం వచ్చే మహిళల శవాలపై ఈ కీచకుడు కన్నేశాడు. వైద్యులు, సిబ్బంది ఎవరూ లేని సమయం చూసి, శవాల దుస్తులు తొలగించి తన వ్యక్తిగత మొబైల్ ఫోన్‌తో నగ్న చిత్రాలను చిత్రీకరించేవాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఆ ఫోటోలను తన మొబైల్‌లోని సీక్రెట్ ఫోల్డర్లలో దాచిపెట్టేవాడు.

**డాక్టర్ ఫిర్యాదుతో వెలుగులోకి..**

కొన్ని రోజులుగా మునీర్ ప్రవర్తనపై అనుమానం రావడంతో ఆసుపత్రి ఫోరెన్సిక్ విభాగం హెడ్ డాక్టర్ మోసినూల్ హక్ అంతర్గతంగా నిఘా పెట్టారు. అతడి ఫోన్‌ను తనిఖీ చేయగా ఈ దారుణం బయటపడింది. దీంతో డాక్టర్ మోసినూల్ హక్ మే 25న బీదర్ న్యూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతడి మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు. అందులో అనేకమంది మహిళల శవాల నగ్న ఫోటోలు లభ్యమవడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు.

**సోషల్ మీడియాలో వైరల్.. రంగంలోకి మహిళా కమిషన్**

ఈ ఫోటోలను నిందితుడు నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇంటర్నెట్‌లో షేర్ చేసినట్లు సమాచారం రావడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారాన్ని కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. మహిళల గోప్యతకు, మానవ హక్కులకు భంగం కలిగించిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖను కమిషన్ ఆదేశించింది.

**కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు**

మృతదేహాల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వైద్య నైతికతను ఉల్లంఘించడంపై పోలీసులు తీవ్రంగా స్పందించారు. నిందితుడు మునీర్ అహ్మద్‌పై భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సంబంధిత కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దారుణంలో అతడికి ఇంకా ఎవరైనా సహకరించారా? ఈ ఫోటోలను ఎవరికైనా విక్రయించాడా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనతో రోగుల కుటుంబాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

# అమ్మపాలెంలో ఘనంగా వెయిట్‌లిఫ్టింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు

**ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం**
**యువత క్రీడల్లో రాణించాలని పిలుపు**




**హైదరాబాద్ పల్స్, జూన్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామంలో గత కొన్ని వారాలుగా నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ శిక్షణా శిబిరం విజయవంతంగా పూర్తవడంతో నిర్వాహకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.క్యాంప్ ముగింపు సందర్భంగా నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అమ్మపాలెం గ్రామ సర్పంచ్ శ్రీమతి కొపెల రాణి, ఉపసర్పంచ్ బోడపట్ల రాజేంద్ర ప్రసాద్ క్రీడాకారులను అభినందిస్తూ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొపెల రాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉందని, అందుకు యువత క్రమశిక్షణతో సాధన చేస్తూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. క్యాంప్ ఇన్‌చార్జ్, మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ కొత్త రాంబాబు మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా యువతకు ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. వెయిట్‌లిఫ్టింగ్ కేవలం శారీరక బలం మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు దోహదపడే క్రీడ అని పేర్కొన్నారు. క్యాంప్‌లో పాల్గొన్న పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించే సామర్థ్యం వారిలో కనిపిస్తోందని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మండలోజు సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా చైతన్యం పెంచేందుకు ఇటువంటి శిబిరాలు నిరంతరం కొనసాగాలని అభిప్రాయపడ్డారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. సీనియర్ వెయిట్‌లిఫ్టర్ మరబోయిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రీడాకారులు విజయం సాధించాలంటే నిరంతర సాధనతో పాటు ఓర్పు, పట్టుదల అవసరమని సూచించారు. ప్రారంభ దశలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమిస్తూ లక్ష్యంపై దృష్టి సారిస్తే తప్పకుండా విజయాలు సాధించవచ్చని ప్రోత్సహించారు. సీనియర్ బాడీ బిల్డర్ చిర్రా నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే వారు జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్యాంప్ ముగింపు సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులు తమ అనుభవాలను పంచుకుంటూ శిక్షణ ద్వారా ఎంతో ఉపయోగకరమైన విషయాలు నేర్చుకున్నామని తెలిపారు. ఈ శిబిరం తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు క్రీడల పట్ల మరింత ఆసక్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం క్రీడా స్ఫూర్తి, ఉత్సాహం, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# పేదల వద్దకే క్యాన్సర్ వైద్య సేవలు : ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, దుబ్బాక : శిశిర హాస్పిటల్ వారి సహకారంతో పేదల వద్దకే క్యాన్సర్ వైద్యసేవలను తీసుకురావడం జరుగుతుందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో బీడీఎల్ సౌజన్యంతో రూ.1 కోటి రూపాయలతో శిశిర హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ బస్సును దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆదివారం దుబ్బాక వంద పడకల ఆస్పత్రిలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శిశిర హాస్పిటల్ వారి సహకారంతో మొదటగా దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్, స్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన లేక చివరి దశలో క్యాన్సర్ను గుర్తించడం వల్ల వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. క్యాన్సర్ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే, చికిత్స తేలికవుతుందని, క్యాన్సర్ పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వస్తున్నాయని, వాటిని చివరి దశలో గుర్తించడంతో వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో ప్రతివారం మహిళలందరికీ ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ నుంచి పేద ప్రజలకు విముక్తి కలగాలని అతి త్వరలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం మరో బస్సును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశిర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సింధు మాధవనేని, శ్రవణ్ తేజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు సుంకోజి ప్రవీణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ ను ఊపేస్తున్న అన్నామలై ఉద్యమం - విజయ్ కు కొత్త టెన్షన్..!!

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, సెంట్రల్ బ్యూరో : తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీజేపీని వీడిన ఫైర్ బ్రాండ్ అన్నామలై నిర్ణయాలు సంచలనంగా మారుతున్నాయి. అన్నామలైకు మద్దతుగా బీజేపీ నేతలు వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఇదే సమయంలో అన్నామలై కొత్త ఉద్యమానికి రాష్ట్రంలోని యువత నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. బీజేపీతో పాటుగా డీఎంకే, విజయ్ పార్టీకి ఈ పరిణామాలు అంతు చిక్కటం లేదు. కొత్త సమీకరణాలకు ఇవి దారి తీస్తున్నాయి.బీజేపీ నుంచి బయటకు వచ్చిన అన్నామలై కేంద్రంగా ఇప్పుడు తమిళనాడులో కొత్త రాజకీయం మొదలైంది. బీజేపీతో తనకు 18 నెలలుగా విభేదాలు ఉన్నాయని.. తాను సామాన్యులకు దగ్గరగా రాజకీయం చేస్తానని అన్నామలై ప్రకటించారు. ఆయనకు మద్దతుగా బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసారు. అయితే, వారి రాజీనామాతో పార్టీకి నష్టం లేదని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అటు అన్నామలై తెర తీశారు. 'వుయ్ ద పీపుల్' పేరుతో ఆయన రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించిన 24 గంటల్లోపే సుమారు 15 లక్షలమంది ఆ ఉద్యమానికి సంబంధించిన వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకున్నారు. బీజేపీ అధిష్ఠానం అన్నామలై రాజీనామాను ఆమోదించిన వెంటనే ఆయన సోషల్ మీడియాలో ప్రజల ముందుకెళ్లి తన రాజకీయ ఉద్యమం గురించి వివరించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యం అంటూ తన కార్యాచరణను ప్రకటించారు.

**అన్నామలై కు భారీగా పెరుగుతున్న మద్దతు**

మరోవైపు, బీజేపీ నుంచి కొందరు అన్నామలై ప్రారంభించిన ఉద్యమంలోకి తెలిసో తెలియకో తొందరపడి చేరారని, వారంతా ఎప్పుడైనా పార్టీకి తిరిగి రావచ్చునని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాగేంద్రన్ తెలిపారు. "అన్నామలై ఉద్యమంలో మా పార్టీకి చెందిన కొంత మంది ఇన్‌చార్జులు, క్షేత్రస్థాయి నాయకులు కూడా చేరినట్లు తెలుసు కున్నాను. తిరిగి వచ్చేయాలని వారందరినీ కోరుతున్నాను." అని తెలిపారు. తన ఉద్యమానికి ప్రధాని మోదీ ఆశీస్సులున్నట్లు అన్నామలై ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉన్నదని నాగేంద్రన్ వ్యాఖ్యానించారు. అయితే, అన్నామలైకు మద్దతు ప్రకటిస్తున్న వారిలో యువత ఎక్కువగా ఉందని గుర్తించారు. దీంతో.. బీజేపీకి మాత్రమే కాదు.. అన్నామలై సెగ పెద్ద ఎత్తున యూత్ మద్దతు తో సీఎం పీఠం దక్కించుకున్న విజయ్ పైన ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. అటు డీఎంకే తాజా పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. అవసరమైన నిర్ణయాలకు సిద్దం అవుతోంది.



# మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన మోత్కుపల్లి బాలకృష్ణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్వీ సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావుకు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని హరీష్‌రావు సూచించినట్లు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావును కలిసినందుకు సంతోషం వ్యక్తం చేసిన బాలకృష్ణ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.




# నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** రాజపేట మండల మాజీ ఎంపిపి బాలమణి యాదగిరి మనుమరాలు మరియు మనుమడి నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు..



# ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల (అర్హులైన మహిలా అభ్యర్థుల నుంచి) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు, మండలంలో 8 పాఠ శాలలకు ప్రీ-ప్రైమరీ విభాగానికి ఒక ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టు మంజూరు ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాజపేట మండల విధ్యాధికారి చందా రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 16 తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరంలో 10 నెలల పాటు మాత్రమే గౌరవ వేతనం చెల్లించబడుతుందన్నారు. ఈ నియామక ప్రక్రియ కోసం నలుగురు సభ్యులతో మండల స్థాయి కమిటీ ఏర్పాటు, అట్టి కమిటీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడీవో), మండల విద్యాధికారి(ఎంఈవో), కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, మంజూరు కాబడిన ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్స్ట్రక్టర్కు గౌరవ వేతనం రూ. 8,000/-, ఆయాకు రూ.6,000/-లు ప్రతి నెలకు గౌరవ వేతనాన్ని ప్రతి విద్యా సంవత్సరంలో 10నెలల పాటు ఏపీపీసీ నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇన్స్ట్రక్టర్కు అర్హతలు ఇంటర్మీడియట్, డీఈడీ, ప్రాథమిక బోధనలో అర్హత కలిగిన వారికి ప్రధాన్యత, ఆయాకు అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలు నుంచి 44సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. అదే గ్రామానికి చెందిన వారు అయి ఉండి నివాసం ఉండాలి.



**అవసరమైన పత్రాలు**

విద్యార్హతల సర్టిఫికెట్లు, బోనాపైడ్, ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు అర్హులైన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో సమర్పించగలని తెలియజేశారు. రాజపేట మండలంలోని సింగారం, పాముకుంట, బొందుగుల, పుట్టగూడెం, చల్లూరు, దూది వెంకటాపురం, రఘునాథపురం, బేగంపేట గ్రామ పాఠశాలలో ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఎంపికైన అభ్యర్థులు తమ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఆయాలుగా (మహిళలు) పనిచేయుటకు 8 పోస్టులు ఖాళీలు ఉన్నట్లు ఎంఈవో తెలిపారు. స్థానిక మండలానికి చెందిన వ్యక్తిగా తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రం చూయించాల్సి ఉంటుందని తెలిపారు. మండల పరిధిలోని స్థానికులకు మొదటి ప్రాదాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

# నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అధికమాస శివ పూజలు

**అన్న పూజా, సామూహిక కుంకుమార్చన మహోత్సవం....**

**వైదిక నిర్వాహకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో**

హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అధికమాసం పురస్కరించుకొని ఈనెల 8వ తేదీ సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు, దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ట బహుళ అష్టమి సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అధిక జేష్ట మాసము పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమములు నిర్వహించబడుతున్నాయన్నరు. ఐదు గంటలకు గణపతి పూజ లఘున్యాస పూర్వక రుద్రాభిషేకములు అన్న పూజ , అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అధికస్య అధికం ఫలం అన్నారు. అధికమాసంలో చేసే ఏ చిన్న పూజా కార్యక్రమం అయినా అధిక ఫలం కలుగజేస్తుందని, అధికమాసంలో చేసే శివ పూజ విశేష ఫలితాలను



ఇస్తుందని, భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక నిర్వహణలో జరుగుతుందన్నారు.

# ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి...

**- ప్రతి మాదిగ యువత ఉద్యోగాలు సాధించాలి....**

**నల్ల చంద్ర స్వామి మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఎంఆర్పిఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో "టు" విలేజ్ 40 రోజుల కార్యాచరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత మహనీయ డా, బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ.... ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువుల్లో రాణించి గొప్ప శిఖరాలు అధిరోహించాలని ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ 31 యేండ్లు అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని వర్గీకరణ ఫలాలు విద్యార్థులు, యువత అందిపుచ్చుకోని జీవితంలో ఉన్నంతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు మాదిగ, ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి మాదిగ, మండల నాయకులు గ్యార భిక్షపతి మాదిగ, గ్యార సోమయ్య మాదిగ, గ్యార సూర్యం మాదిగ, గ్యార సాయిలు మాదిగ, గ్యార సురేష్ మాదిగ, గ్యార బాబు మాదిగ, గ్యార యుగేందర్ మాదిగ, గ్యార అశోక్ మాదిగ, గ్యార వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డి సంగతి జూన్ 15 తర్వాత తేలుస్తా.. బరాబర్ జవాబిస్తా: సీఎం రేవంత్ రెడ్డి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జూన్ 15వ తేదీ తర్వాత ఆయన సంగతి బరాబర్గా తేలుస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్లో రూ.1600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు."తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ నది ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని ఆయన ఆరోపించారు. "రీజనల్ రింగ్ రోడ్డు అనుమతుల కోసం నేను యాభై సార్లు ఢిల్లీకి వెళ్లాను, ప్రధానిని కలిశాను. దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా? హైదరాబాద్ ప్రజలు ఆయనకు ఓట్లు వేయలేదా?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.అన్ని అనుమతులు వచ్చాక మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని, మూసీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, మిగిలిన 25 లక్షల టన్నులను కేంద్రంతో కొనిపించే బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. బీజేపీలో ఉంటూనే చీకట్లో ఇతరులతో కిషన్ రెడ్డి సహకారం తీసుకుంటున్నారని, గతంలో కుమ్మక్కు రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు.అభివృద్ధి విషయంలో తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సీఎం స్పష్టం చేశారు. "నిజంగా నేను రాజకీయం చేస్తే, బీఆర్ఎస్ నేత బండారు లక్ష్మారెడ్డి తండ్రిగారైన బండారు రాజిరెడ్డి పేరును ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్కు పెట్టేవాడిని కాదు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తించాం" అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతామని, కానీ ఆయన సహకరించడం లేదని అన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం వల్లే తాను ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నానని, కొడంగల్లో ఓడిపోయిన తనను ఇక్కడి ప్రజలే ఆశీర్వదించి గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మల్కాజిగిరిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, అందులో భాగంగానే పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. మూసీ ప్రక్షాళన రెండో దశను నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపడతామని, వంద రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేద్దామని, ఇప్పుడు నగరాభివృద్ధికి అందరూ కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం, రేణికుంట గ్రామానికి చెందిన బూరుగు నరసింహ రెడ్డి తల్లి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత, మాజీ డిసిసిబి ఛైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర అలంకరణలో పాల్గొన్న ఇంజ మహేష్



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం, బొందుగుల గ్రామం రాజపేట మండల మాజీ ఎంపీపీ.. గొప్పగాని బాలమణి యాదగిరి గౌడ్ పెద్ద కుమారుడు శ్రీకాంత్ కూతురి భాగ్య రేఖ నూతన వస్త్ర అలంకరణలో ఐ.ఎన్.టి.యు.సి -327, యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెజరర్ ఇంజ మహేష్, డివిజన్ సెక్రెటరీ రాపోలు రామచంద్రారెడ్డి, డివిజన్ ట్రెజరర్ సాగిన రమేష్, ఆలేరు సబ్ డివిజన్ నాయకులు బి.అమరేందర్, మోటకొండూరు సెక్షన్ లీడర్ బండ రవి, ఐఎన్టీయూసీ నాయకులు, గోనెల యాదగిరి, బైరి బాలకృష్ణ, ఎర్ర బాలరాజు, బొమ్మ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# గొంగళి పురుగు తింటుంటే.. కాపాడండి అంటూ కందిరీగలను పిలుస్తున్న మొక్కలు!

శత్రువుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి మొక్కలు కూడా తెలివైన వ్యూహాలు పన్నుతాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. చిక్కుడు జాతి మొక్కలు (రాజ్మా, పింటో బీన్స్ వంటివి) తమ ఆకులపై గొంగళి పురుగులు దాడి చేసినప్పుడు, గాలిలోకి ప్రత్యేక రసాయనాలను విడుదల చేసి కందిరీగలను సాయానికి పిలుస్తాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. ఈ కందిరీగలు ఆ గొంగళి పురుగులను వేటాడి మొక్కలను కాపాడతాయి.

యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం ఈ ఆసక్తికరమైన విషయాన్ని కనుగొంది. గొంగళి పురుగు ఆకులను కొరికినప్పుడు, దాని లాలాజలంలోని 'ఇన్సెప్టిన్' అనే ఒక రసాయనాన్ని మొక్కలోని 'ఐఎన్ఆర్' అనే ప్రత్యేక రిసెప్టార్ గుర్తిస్తుంది. ఇది కేవలం గాయమైందా లేక కీటకం తింటుందా అనేది పసిగట్టడానికి మొక్కకు సహాయపడుతుంది.

శత్రువు దాడి చేస్తోందని నిర్ధారించుకున్న వెంటనే, మొక్క గాలిలో కొన్ని రసాయన సంకేతాలను విడుదల చేస్తుంది. ఈ వాసన ఒక హెచ్చరికలా పనిచేసి, గొంగళి పురుగుల శత్రువులైన కందిరీగలను ఆకర్షిస్తుంది. ఆ తర్వాత కందిరీగలు అక్కడికి చేరుకుని గొంగళి పురుగులను తినడం లేదా వాటి శరీరంలో గుడ్లు పెట్టి నాశనం చేస్తాయి.

మెక్సికోలోని ఒక్సాకాలో నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రయోగాల్లో ఈ విషయం స్పష్టంగా రుజువైంది. ఐఎన్ఆర్ రిసెప్టార్ సరిగ్గా పనిచేయని మొక్కలు తక్కువ రసాయనాలను విడుదల చేశాయని, వాటి వద్దకు కందిరీగలు రావడం సుమారు 40 శాతం తగ్గిపోయిందని పరిశోధకులు గుర్తించారు. 2026 మే 27న 'సైన్స్ అడ్వాన్సెస్' జర్నల్లో ఈ అధ్యయన వివరాలను ప్రచురించారు. ఈ ఆవిష్కరణ వ్యవసాయ రంగంలో పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటలను కాపాడుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.